తెలంగాణ దిక్సూచి జయశంకర్

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- జిల్లా వ్యాప్తంగా జయశంకర్ సార్ జయంతి
- పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు, అధికారులు

శాయంపేట : తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జయశంకర్‌సార్ జయంతి ఉత్సవాలను నిర్వహించగా ఆయన హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, వారిపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. ప్రభుత్వం అధికారికంగా జయశంకర్ జయంతి, వర్ధంతిని నిర్వహిస్తోందన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ వేడుకలను బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ ఆధ్వర్యంలో నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, నాయకులు పోతు రమణారెడ్డి, పాడిశెట్టి గణేశ్, వెంకట్, రమేశ్ పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో..

ఎల్కతుర్తి : తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ జయంతిని మంగళవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని గ్రంథాలయం ఆవరణలో నిర్వహించారు. అలాగే ఎల్కతుర్తి మండల కేంద్రంలో వివిధ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు జయశంకర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ పార్టీల నాయకులు, సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికారులు, పాల్గొన్నారు.



శాయంపేట : జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, నాయకులు

వేలేరులో..

వేలేరు : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. బండతండా పాఠశాలలో మండల ప్రత్యేకాధికారి మల్లయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోమి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

దామెరలో..

దామెర : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలరాజు, ఏపీఓ శారద, టీఏ సురేందర్ పాల్గొన్నారు.

ఐనవోలులో..

ఐనవోలు : ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని అధికారులు మంగళవారం నివాళులర్పించారు. పెరుమాండ్లగూడెం గ్రామంలో ఎంపీడీఓ పులి వెంకటేశ్వర్లు, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి చందర్‌రావు, ఏపీఓ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ , కారోబార్ రాజు, అంగన్‌వాడీలు, ఆశాలు, మహిళ సంఘాల ప్రతినిధులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మండలంలో వివిధ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జయశంకర్ జయంతిని నిర్వహించి సార్ చిత్రపటానికి పూలమాల వేశారు.



ఎల్కతుర్తిలో..

ఆత్మకూరులో..

ఆత్మకూరు : మండల కేంద్రంతో పాటు జయశంకర్ స్వగ్రామమైన అక్కంపేటలో మంగళవారం జయశంకర్ సార్ జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, నాయకులు బీరం సుధాకర్‌రెడ్డి, ముద్దం సాంబయ్య, వాసు పాల్గొన్నారు.

కమలాపూర్‌లో..

కమలాపూర్ : మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతిని నిర్వహించారు. శనిగరంతో పాటు వివిధ గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గుండె బాబు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈఓ రమణారెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీఓ రవి, ఏపీఓ రమేశ్, పీఆర్ ఏఈ మధు, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



దామెరలో..

పరకాలలో..

హన్మకొండ (పరకాల) : తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పరకాలలో మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత, కమిషనర్ నరసింహతో పాటు పాలకవర్గ సభ్యులు, అధికారులు, ఉద్యోగులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సంతోశ్‌కుమార్, అధ్యాపకులు జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పించారు.

నడికూడలో..

నడికూడ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఎంపీడీఓ చిర్రబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, రాజేందర్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఐనవోలులో..



పరకాలలో..



కమలాపూర్‌లో..



నడికూడలో..

క్లుప్తంగా

మెపా మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

కమలాపూర్ : ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మొటం శ్రీనివాస్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం మెపా జిల్లా ప్రధానకార్యదర్శి అమ్మగారి శ్యాం ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మెపా మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్‌ను ఎన్నుకుని నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. జాతి ఐక్యత, అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని, రిజర్వేషన్ సాధన కోసం శక్తివచంన లేకుండా పోరాటం చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మెపా రాష్ట్ర కార్యదర్శులు రామకృష్ణ, చిరంజీవి, రాజు, జిల్లా గౌరవ అధ్యక్షుడు రాణాప్రతాప్, మండల పెద్దలు సుభాష జయశంకర్, పిట్టల రవి, శ్రీనివాస్, కుమారస్వామి, తిరుపతి, భిక్షపతి, చిరంజీవి, సాంబమూర్తి, సుధాకర్, రాజు, కులస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



కమలాపూర్ : మండల కేంద్రానికి చెందిన మొటం రాజేశ్ ఇటీవల చేపల వేటకు వెళ్లి మృతిచెందాడు. బాధిత కుటుంబానికి మంగళవారం ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) ఆధ్వర్యంలో రూ.91 వేలు ఆర్థికసాయం అందించారు. అంతకుముందు రాజేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి మల్లిక్ ఎంవీకే ముదిరాజ్, రాష్ట్ర నాయకులు తాళ్ల రవి, కొటం రమేశ్, జోడు ప్రదీప్, పిట్టల రాజు, పెండ్యాల వెంకటేశ్, కొత్తూరు రాంమోహన్, కొండ వెంకటేశ్వర్లు, రావుల రాజు, అంబటి కుమార్, తోట రాజు, గుర్రం యాదగిరి, మాజీ సర్పంచ్ గందసిరి రవికుమార్ పాల్గొన్నారు.

వాగులోనే చెత్తాచెదారం



వేలేరు : మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో గల మద్యలవాగులో గ్రామానికి చెందిన కొంతమంది చెత్తాచెదారం వేయడంతో దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది చికెన్ షాపు యజమానులు వ్యర్థాలను వాగులోనే వేస్తుండటంతో కంపు కొడుతోందని వాపోతున్నారు. చికెన్ వ్యర్థాలు తినేందుకు కుక్కలు వాగు వద్దకు వచ్చి వాహనదారుల వెంట పడుతూ దాడి చేస్తున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వానాకాలం కావడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వాగులోని చెత్తాచెదారం తొలగించాలని కోరుతున్నారు. చికెన్ వ్యర్థాలు వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉచిత కేన్సర్ వైద్యశిబిరం

ధర్మసాగర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండల వైద్యాధికారి గోపీనాథ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి కేన్సర్ (ఎన్‌సీడీ) స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 89 మందికి వైద్యపరీక్షలు చేసి అవసరంఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. కొంత మందిని మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం, జీఎంహెచ్ ఆసుపత్రులకు రెఫర్ చేశారు. ఉచిత వైద్యశిబిరానికి మంచి స్పందన వచ్చినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇఫ్తికర్ అహ్మద్, పల్లెదావఖాన వైద్యాధికారులు, హెల్త్ సూపర్ వైజర్లు, స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలు హాస్యాస్పదం

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సొసైటీలో అవినీతి జరిగిందని బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండల యాకయ్య గౌడ్ ఎద్దేవా చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి సొసైటీ గోదాంను శంకుస్థాపన చేసి ప్రారంభించారని గుర్తు చేశారు. నాడు జరగని అవినీతి చైర్మన్ పార్టీ మారడంతోనే ఎలా జరిగిందని ప్రశ్నించారు. సొసైటీకి గతంలోనూ, ప్రస్తుతం ఒకే పాలకవర్గం ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో రైతులు సంబురాలు చేసుకుంటుండగా వారిని పక్కదారి పట్టించేలా ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు



హన్మకొండ (పరకాల) : మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిస కావొద్దని ప్రముఖ సైక్రియాటిస్టు డాక్టర్ ప్రహశిత్ కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన విద్యార్థుల భవిష్యత్ నాశనం అవుతుందని అన్నారు. పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సంపత్‌కుమార్ అధ్యక్షతన విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రముఖ సైక్రియాటిస్టు డాక్టర్ ప్రహశిత్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలపై దృష్టిసారించడం వలన దేశ ప్రయోజకులుగా మారుతారని, లేనిపక్షంలో వారి జీవితాలు అంధకారం అవుతుందని అన్నారు. జీవితం చాలా విలువైందని, ఏ ఒక్కరూ ఆత్మహత్యకు పాల్పడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నార్కోటిక్స్ సీఐ సురేశ్, పరకాల సీఐ క్రాంతికుమార్, మెడికల్ అధికారి శోభ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం

ఐనవోలు : ప్రఖ్యాత ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, భక్తి గీతాలతో భజన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. శ్రావణ మాసం హనుమాన్‌కు ప్రీతికరమైన మంగళవారం రోజున భూపాల్‌పల్లి జిల్లా మహదేవపూర్ మండలం బెగుళూరు గ్రామానికి చెందిన 25 మంది సభ్యుల బృందం ఆలయ మండపంలో హనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమం చేపట్టినట్లు ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, బృందం అధ్యక్షుడు దారం రమణయ్య, అర్చక సిబ్బంది, బృందం సభ్యులు, స్థానికులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను బదిలీ చేయొద్దు



వినతిపత్రం అందజేస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు

ఐనవోలు : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పేరుతో బదిలీ చేయొద్దని గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థుల అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు ఎంఈఓ వెంకటేశ్వర్‌రావుకు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను డిప్యూటేషన్ చేస్తారని సమాచారం ఉందన్నారు. గ్రామస్తుల, పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న పాఠశాలను పరిరక్షించాలని ఎంఈఓకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఉప సర్పంచ్ అడ్డగూడి సతీశ్‌కుమార్, పూర్వ విద్యార్థుల పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు బొల్లపెల్లి సురేశ్, రాజారపు రాజ్‌కుమార్, నల్లబెట్ట చిన్న రాజు, బరిగెల భాస్కర్, బరిగెల రాజయ్య, కొండేటి ప్రభాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్ష వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నర్సంపేట : హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న సత్యాగ్రహ దీక్ష కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ అధ్యక్షతన మంగళవారం రాష్ట్ర నాయకుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం వెంకటనారాయణ మాట్లాడారు. దీక్షను విజయవంతం చేయాలని కోరారు. కుల గణన చేసి బీసీల రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు, ఎన్నారై సెల్ రాష్ట్ర నాయకుడు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆరు మొక్కలు నాటాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట : ప్రతిఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఆరు మొక్కలు నాటాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మొక్కలను నాటారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో చీపురుతో రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నర్సరీలు, అటవీశాఖ నుంచి అందజేసే మొక్కలను ప్రతి ఇంటికి ఆరు చొప్పున నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని అన్నారు. వర్షాకాలంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. గుంతల్లో నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు, ఈగలు , ప్రబలి మలేరియా, డెంగీ, టైఫాయిడ్ బారిన పడే అవకాశం ఉందని, గుంతలను మట్టితో పూడ్చివేయాలని అన్నారు. అనంతరం మాజీ ఎంపీపీ చంద్రప్రకాశ్ శాయంపేట నుంచి ఆత్మకూరు వెళ్లే దారిలో రోడ్డు విస్తరణ పనుల్లో సైడ్‌కాల్వల నిర్మాణం తొలగించారని, వర్షాలు కురిస్తే రోడ్డుపై నుంచి వరద నీరు ప్రవహిస్తుందని, సైడ్ కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ రమాకాంత్, తహసీల్దార్ సుభాషిణి, ఎంపీడీఓ ఫణిచంద్ర, ఎంపీఓ రంజిత్‌కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చల్లా చక్రపాణి, చిందం రవి, రవీందర్, మార్కండేయ, ప్రకాశ్‌రెడ్డి, కృష్ణమూర్తి, భాస్కర్, రఫీ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్ సెంటర్‌లో రోడ్డు ఊడుస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

హన్మకొండ (పరకాల) : మొక్కలు నాటడంతో పాటు పరిసరాల పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత సూచించారు. మంగళవారం పరకాల మున్సిపాలిటీలోని 20వ వార్డులో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని మున్సిపల్ ఉద్యోగులు, స్థానిక వార్డు ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈనెల 9 వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు.

వేలేరు : నాటిన ప్రతీ మొక్కను కాపాడాలని ఎస్సై సురేశ్ సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వన మహోత్సవంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు.

కమలాపూర్ : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి పిలుపునిచ్చారు. మాదన్నపేట, శనిగరం, అంబాల గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు.

సంక్షిప్తంగా

సబ్ రిజిస్ట్రార్‌గా హరికిషన్ నాయక్



ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండల సబ్ రిజిస్ట్రార్‌గా హరికిషన్ నాయక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల జిల్లాలో సుదీర్ఘ కాలంగా పనిచేసిన ఆయన రాష్ట్ర వ్యాప్త బదిలీల్లో భాగంగా భీమదేవపల్లి మండలానికి బదిలీపై వచ్చారు. భీమదేవరపల్లి మండల పరిధిలో వేలేరు, ధర్మసాగర్, కమలాపూర్, ఎల్కతుర్తి మండలాల్లోని ఆయా గ్రామాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉంటాయని, గమనించాలని సూచించారు.

పంట నష్టం చేసిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి

ఐనవోలు : రెండు ఎకరాల విస్తీర్ణంలో చేతికి వచ్చిన పత్తి, మొక్కజొన్న పంటలను ధ్వంసం చేసిన వ్యక్తి నష్ట పరిహారం చెల్లించేలా చర్య తీసుకోవాలని మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన బండమీది సాంబరాజు కోరారు. బాధితుడు సాంబరాజు తెలిపిన వివరాల ప్రకారం.. తమ తల్లిదండ్రుల ఆస్తి ఐనవోలు శివారు ఎల్లబండ వద్ద సర్వే నంబర్ 375లోని ఉప నంబర్‌లో రెండు ఎకరాల రాగడి భూమి ఉందన్నారు. తాను ఒక ఎకరంలో మొక్కజొన్న, మరో ఎకరంలో పత్తి సాగు చేస్తున్నట్లు తెలిపారు. పంట చేతికి వచ్చే సమయంలో నందనం గ్రామానికి చెందిన పిడుగు కుమార్ సోమవారం రాత్రి ఎవరూ లేని సమయంలో రోటావేటర్‌తో మొత్తం పంటను నేలమట్టం చేశాడని తెలిపాడు. దీనికి కారకుడైన కుమార్ అనే వ్యక్తిపై చర్య తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై పస్తం శ్రీనివాస్‌ను వివరణ కోరగా కొత్త చట్టం బీఎన్ఎస్ సెక్షన్ 324, 329 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

ఫ్యాన్లు అందించిన ఎమ్మెల్యే



ఐనవోలు : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పంథిని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సందర్శించారు. ఈ సందర్భంగా డయాస్ వద్ద ఫ్యాన్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు హెచ్ఎం, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. తాను స్వంతంగా ఫ్యాన్లు అందిస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నాగరాజు.. మంగళవారం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మదూరి మల్లేశం ద్వారా రెండు కొత్త సీలింగ్ ఫ్యాన్లను పంపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

యువకుడిపై కేసు నమోదు

దామెర : యువతిని మోసం చేసిన యువకునిపై కేసు నమోదు అయ్యింది. ఈ సంఘటన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై కొంక అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమ పేరుతో గాని శ్రీకాంత్ అనే యువకుడు మోసం చేశాడు. దీంతో సదరు యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదును స్వీకరించి యువకునిపై కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

కళాకారుల పండగను జయప్రదం చేయాలి

ధర్మసాగర్ : రేపు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి ప్రజా కళాకారుల పండగను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టిపాక రవి పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దపెండ్యాలలో మంగళవారం దానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రమతో పాటే పాట పుట్టిందని, అలా మొదలైన పాట యక్షగానమై సింధు బాగోతమై గొల్ల సుద్దులు, జములిక, శాస్త్రీయ జానపద గిరిజన సాంప్రదాయ నృత్యాలతో బిన్న కళారూపాలతో ఆవిర్భవించిందన్నారు.

గద్దర్ వర్ధంతి



శాయంపేట : ప్రజాయుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతిని మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, బీఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరికిళ్ల దేవయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం పని చేస్తూ ముందుకు సాగాడని కొనియాడారు. బీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు సుమన్ పాల్గొన్నారు.

బాలికల సంరక్షణ అందరి బాధ్యత



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

దామెర : బాలిక సంరక్షణ ప్రతీఒక్కరి బాధ్యతని ఊరుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అన్నారు. సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో లింగాధారిత హింస, లింగ సున్నితత్వంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలబాలికలు లక్ష్యానికి తగిన విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. ఇబ్బందులు, సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. తప్పని పరిస్థితుల్లో తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం 12 మంది విద్యార్థులతో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటుచేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ సంస్థ మేనేజర్ కవిరాజు, గణపతి, రమణారెడ్డి, శ్రీనివాసులు, వసుంధర, ఇందిర, రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

పర్వతగిరి : స్థానిక ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ప్రవీణ్‌ను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం శాలువాతో సన్మానించారు.అనంతరం శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

వంద కోట్లు మంజూరు చేయాలి

కమలాపూర్ : బ్రాహ్మణ పరిషత్‌కు వంద కోట్లు మంజూరు చేయాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మోత్కూరి రాము ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలోని ఆయన స్వగృహంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ పరిషత్‌కు రూ.50 కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్‌ను సన్మానించారు. . త్వరితగతిన బ్రాహ్మణ పరిషత్ కమిటీని నియమించాలని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నమిలికొండ కిరణ్‌కుమార్ ప్రభుత్వ విప్‌ను కోరారు. హుజూరాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి, గ్రేటర్ వరంగల్ కోశాధికారి వంశీధర్‌రావు, ఆలేరు మాజీ సర్పంచ్ మోహన్‌రావు, శేషగిరిరావు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్ ఐలయ్యను సన్మానిస్తున్న నాయకులు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9553955722
9010299096
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్. రమేష్ (S.R) : 9441557565 (ఎల్కతుర్తి)
కె. సుధాకర్ (A.C.O) : 9177258410 (హన్మకొండ)